ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

సంక్షిప్తి

ఖైదీలు – కేంద్ర కారాగారం, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా – **నిమ్మకూరి సాయిరాం, ఖైదీ నెంబర్.5394**– పెరోలు పై (15) రోజులు పొడిగింపు – ఉత్తర్వులు మంజూరు చేయడమైనది.

ఆంతరంగిక (పెరోలు & హెచ్ ఆర్ సి) శాఖ

జి.ఓ.ఆర్.టి.నెంబర్.1063 **తేది:19.11.2021**

ఈ క్రింది వాటిని చూడండి:-

1. ప్రభుత్వ జి.ఓ.ఆర్.టి.నెంబర్.915, ఆంతరంగిక (పెరోలు & హెచ్ ఆర్ సి) శాఖ, తేదీ:30.09.2021.
2. ప్రభుత్వ జి.ఓ.ఆర్.టి.నెంబర్.987, ఆంతరంగిక (పెరోలు & హెచ్ ఆర్ సి) శాఖ, తేదీ:03.11.2021.
3. నిమ్మకూరి సాయిరాం, S/o. సూరి బాబు, ఖైదీ నెంబర్.5394, కేంద్రకారాగారం, రాజమహేంద్రవరం వారి యొక్క ధరఖాస్తును, శ్రీ. కే. పార్థ సారధి, ఎం.ఎల్.ఎ., పెనమలూరు నియోజకవర్గం వారి, ద్వార తేదీ:05.11.2021.

-000-

ఉత్తరువు :-

1973, క్రిమినలు ప్రొసీజరు కోడు (1974లో 2వ కేంద్ర చట్టం) లోని 432వ విభాగం ద్వారా లభ్యమైన అధికారాలను పురస్కరించుకొని ప్రభుత్వ ప్రత్యేక కేసుగా భావించి **ఏ.పి.ప్రిజన్స్ రూల్స్, 1981లోని రూల్ 17 మరియు రూల్ 21 ని సడలిస్తూ**, కేంద్రకారాగారం, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా జైలులో వుంచిన **నిమ్మకూరి సాయిరాం, ఖైదీ నెంబర్.5394** శిక్ష పడిన ఖైదీకి అమలు చేయాల్సిన శిక్షను, పైన పేర్కొన్న **జి.ఓ.ఆర్.టి.నెంబర్.987, అంతరంగిక (పెరోలు & హెచ్ ఆర్ సి) శాఖ, తేదీ: 03.11.2021** లో మంజూరయిన పెరోలు కాలం ముగిసిన తేదీ నుండి మరి కొంత కాలం అనగా **20.11.2021 నుండి 04.12.2021** వరకు అమలు కాకుండా ఇందుమూలంగా నిలుపుదల చేయడమయినది **మరియు తదుపరి పెరోలు పొడగింపు ఉత్తర్వులు ఇవ్వబడవు.** ఈ నిలుపుదల ఆయన మీద ఎలాంటి ప్రతికూల నివేదిక లేకుండా వుండడం, తదితర మామూలు నిబంధనలకు లోబడివుండాలి. గడువు తేదీనాడు ఆయన కారాగారానికి రిపోర్టు చేయవలసినదిగా ఆదేశించడమైనది.

2. పై ఖైదీ, గడువు తేదీనాడు కారాగారానికి వచ్చి తనకు తాను లొంగిపోనియెడల, ఆయనను అరెస్టుచేసి కారాగారానికి పంపవలసినదిగా **సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు, మచిలీపట్నం, కృష్ణా జిల్లా వారిని** ఆదేశించడమైనది.

(ఆంధ్ర ప్రదేశ్ గవర్నరు ఉత్తరువు క్రింద, వారి పేరిట)

కుమార్ విశ్వజిత్

ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి

ఈ క్రింది వారికి :-

సూపరింటెండెంటు ఆఫ్ జైల్స్, కేంద్ర కారాగారం, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా.

సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.

జైళ్ళ మరియు సంస్కరణ సేవల డైరెక్టర్ జనరల్, గులాబి తోట, దుర్గాపురం,

విజయవాడ , కృష్ణా జిల్లా, ఆంధ్ర ప్రదేశ్.

నకలు ప్రతి : నిమ్మకూరి సాయిరాం, S/o. సూరి బాబు, ఖైదీ నెంబర్.5394,

హౌస్.నెంబర్.5-260/3, దుర్గాపురము –గ్రామము, జగ్గయ్యపేట మండలం, కృష్ణా జిల్లా.

// ఉత్తరువు ద్వారా పంపడమైనది //

విభాగాదికారి